విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ఓటు హక్కు తప్పని సరిగా వినియోగించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ఓటు హక్కు వినియోగించుకోలేనివారు మిగిలిన ప్రజల ఓట్లతో ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థిని ప్రశ్నించే అధికారం కోల్పోతారని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. గురువారం కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో జరిగిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ సర్కిల్ (పాత లక్ష్మీ టాకీస్) నుండి జిల్లా పరిషత్ వరకు ప్రజలతో ఓటు విలువ, ప్రాధాన్యత అంశాల నినాదాలతో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ఎంతో అందంగా తీర్చిదిద్దిన రంగురంగుల రంగవల్లికలను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రసంగాన్ని, విలువిద్యలో ఆసియా క్రీడోత్సవంలో బంగారు పతాక విజేత జ్యోతి సురేఖ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడం గురించి తెలిపిన వీడియోలను బిగ్ స్క్రీన్ ద్వారా అందరూ వీక్షించారు. అనంతరం సభలో పాల్గొన్న వారందరి చేత ఓటు ప్రతిజ్ఞ చేయించారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఓటు హక్కు ఎంత పవిత్రమైనదో విధిగా తెలుసుకోవాలన్నారు. పూర్వకాలంలో ఓటు ద్వారా తమ అభిప్రాయం తెలియజేసే విధానం కేవలం రోమన్ సామ్రాజ్యంలోనే ఉండేదని ఓటు అనేది ప్రాణం కన్నా ఎక్కువ అని చెబుతూ,మన దేశంలో ఎందరో త్యాగ ఫలితంగా పరాయి దేశస్తుల పాలన నుంచి విముక్తులమై ప్రజాస్వామ్య దేశాన్ని ఏర్పరచుకున్నామన్నారు ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలతో కొనసాగే విధానం మహోన్నతమైనదనిమన రాజ్యాంగం చాలా గొప్పదని అన్నారు. అనేక మతాలు, జాతులు, భాషలు, కులాలు ఉన్నా, భిన్నత్వంలో ఏకత్వంతో విరాజిల్లు తున్న గొప్ప దేశం మనదని. ప్రజాస్వామ్యంలో మాత్రమే భావ స్వేచ్ఛకు అవకాశం వుంటుందని అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటింగ్ ప్రక్రియ పునాది అని, ముఖ్యంగా యువత,విద్యార్థికులు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఆరు

నెలలపాటు ఒకే చోట వున్నవారికి అక్కడే ఓటు హక్కును కల్పించడం జరుగుతుందని తెలిపారు. యువత విజ్ఞతతో ఓటు వేసి మంచి పాలకులను ఎన్నుకోవాలని, ఓటు హక్కు వున్న వారంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి ఏటా జనవరి 25వ తేదీన ఓటర్లకు అవగాహన కలిగించుటకు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకున్న సీనియర్ సిటిజెన్లు బండి లక్ష్మణస్వామి, అంజనీదేవి, వేదపల్లి జ్ఞానేశ్వరి, ముదిగొండ శాస్త్రి, ఎండి ఫాతిమా, శాంతి తదితరులను కలెక్టర్ పి. రాజాబాబు సత్కరించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వ్యక్తృత్వపు పోటీలు, చిత్రలేఖనం రంగోలీ పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ స్వహస్తాల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా,మచిలీపట్నం ఆర్డిఓ ఎం.వాణి, తహసిల్దార్ శ్రీ విద్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి మెండు సురేష్, డిటి శ్యాంబాబు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ నోబుల్ కళాశాల ప్రిన్సిపల్ జాన్ ఎర్నెస్ట్, పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామం నందు గురువారం వై.యస్.ఆర్ ఆసరా వారోత్సవాలలో ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక, పెడన నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక, మాట్లాడుతూ వై.యస్.ఆర్ ఆసరా పథకం యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్ర అక్కాచెల్లెమ్మలను ఆర్థికంగా బలోపేతం చేయడమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు.పెడన నియోజకవర్గ ఇన్చార్జ్ ఉప్పాల రాము మాట్లాడుతూ గ్రామ ప్రజల అడగకముందే మీ మంచినీటి సమస్య ఏంటో నాకు తెలుసు మీ సమస్య తీర్చి మిమ్ములను ఓటు అడగడానికి వస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, డ్వాక్రా మహిళలు మరియు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

సీనియర్ కమ్యూనిస్టు మాతంగి కోటేశ్వరరావు మృతి

విశాలాంధ్ర-చల్లపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ సభ్యులు మాతంగి కోటేశ్వరరావు (వెన్ను) (76) గురువారం మృతి చెందారు. కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం చల్లపల్లి మండలం నిమ్మగడ్డ గ్రామంలోని ఆయన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. మాతంగి కోటేశ్వరరావు ఆది నుండి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ఉంటూ తుది శ్వాస వరకు కొనసాగారు. సీపీఐ నిమ్మగడ్డ యూనిట్ కార్యదర్శిగా సేవలందించారు. కమ్యూనిస్టు పార్టీ తరుపున పంచాయతీ పాలకవర్గ సభ్యునిగా ఎన్నికై ప్రజాగళం వినిపించారు. ఉవ్వెత్తున సాగిన లంక భూముల పోరాటంలో కామ్రేడ్ మాలెంపాటి బాల భాస్కరరావు, మాలంపాటి సీతారామయ్య సాహచర్యంలో ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారు.

కోటేశ్వరావు మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు : అడ్డాడ

కోటేశ్వరరావు మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు నివాళులర్పించారు. కోటేశ్వరావు మరణవార్త తెలుసుకున్న ఆయన నిమ్మగడ్డ వెళ్లి కోటేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా జీవించిన మాతంగి కోటేశ్వరరావు నేటితరం నాయకులకు ఆదర్శనీయమన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ పిలుపు మేరకు జరిగే అనేక పోరాటాలలో ముందు నడిచే వారని పేర్కొన్నారు. శరీరం సహకరించినప్పటికీ ఎర్రజెండా పోరాటం అంటే ముందుండి నడిచే వారిని అలాంటి కార్యకర్తను కోల్పోవడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు కోటేశ్వరావు భౌతికాయానికి నివాళులర్పించిన వారిలో నాయకులు మాలెంపాటి కాంచనరావు, మాలెంపాటి కోటేశ్వరరావు, గుత్తికొండ రామారావు, కంచర్ల కుమారి, పెనుమత్స రాజారత్నం, పెనుమత్స ప్రభాకర్ రావు, బడుగు భాస్కరరావు, బడుగు విశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతుల సమస్యలు తీర్చాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా ఆర్థికంగానూ నష్టపోతున్నారనీ, రైతుల ఇబ్బందులు తీర్చాలని చల్లపల్లి మండల పరిషత్ సమావేశంలో ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులను కోరారు. చల్లపల్లి మండల పరిషత్ సమావేశం ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన గురువారం సాయంత్రం జరిగింది. వ్యవసాయశాఖ సమీక్ష సమయంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావులు ధాన్యం కొనుగోలులో ఇబ్బందులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గతంలో కొంతకాలం ఆఫ్లైన్లో కొనుగోలు చేసి ఆ తర్వాత ఆఫ్లైన్ నిలిపివేసి ఆన్లైన్ విధానంలో కొనుగోలు చేస్తున్నారనీ, దీనికితోడు దూరాన ఉన్న మిల్లులకు ధాన్యం కేటాయింపు జరగటంతో రైతులు అదనపు మొత్తాన్ని చెల్లించాల్సి వస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ ధర కంటే అదనపు మొత్తానికి విక్రయించుకునే రైతులు నేడు ప్రభుత్వ మద్దతు ధర సైతం పొందలేని స్థితిలో విక్రయించుకుంటు న్నారని వాపోయారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరగా, ఆఫ్లైన్ విధానం అమలుచేయాలని ఉన్నతాధికారులను కోరామని ఏవో జి. సాయిసింధు తెలిపారు. ఆర్ డబ్ల్యుఎస్ శాఖ సమీక్ష సమయంలో జలజీవని మిషన్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి, గ్రామంలో తాగునీటి సరఫరా విషయాలపై అధికారులు, ప్రజాప్రతినిధుల నడుమ చర్చ జరిగింది. వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటం, మురుగుకాల్వలు బాగుచేయటం తదితర అంశాలపై ఎంపీపీ కోట విజయ రాధిక అధికారులకు పలు సూచనలు చేశారు. స్థాయీ సంఘాల ఏర్పాటు, మండల పరిషత్ నిధుల కేటాయింపుపై ఎంపీడీవో సిహెచ్.చినరాట్నాలు సూచనలు, సలహాలు అందించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సొసైటీ చైర్పర్సన్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పెనమలూరులో వైసీపీ జెండా ఎగురవేయాలి : మంత్రి జోగి

విశాలాంధ్ర-కంకిపాడు: చంద్రబాబు నాయుడు పెనమలూరు నుంచి బరిలోకి దిగుతున్నారనే సమాచారంతోనే జగన్ నన్ను ఇక్కడి నుంచి పోటీ చేయిస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కంకిపాడు లో జరిగిన అయాన కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల తొలి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పెనమలూరు వచ్చాక నన్ను చూసి చంద్రబాబు పారిపోయాడని, ప్రతి కార్యకర్తకు నిత్యం అందుబాటులో ఉంటానని నన్ను నమ్మాలని రమేష్ కార్యకర్తల నుద్దేశించి ప్రసంగించారు. 2024లో పెనమలూరులో వైసీపీ జెండా విజయకేతనం ఎగురవేయటం తథ్యమని అని రమేష్ అన్నారు. కార్యకర్తలను ఉత్సహపరిచే లా ... మంత్రి రమేష్ ప్రసంగించారు. ఇందులో ఎంపీ అయోధ్య రామిరెడ్డి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-చల్లపల్లి : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం చల్లపల్లి మండలంలోని గ్రామాల్లో నిర్వహించారు. చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, తహసీల్దార్ కె.గోపాలకృష్ణలు పాల్గొని సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి పివి. మాధవేంద్రరావు, వీఆర్వో చల్లపల్లి ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ కె.సుధాకర్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

బీసీల సత్తా చూపిద్దాం

విశాలాంధ్ర-కూచిపూడి : బీసీల బతుకులు బుక్ చేసిన జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెబుదామని, హత్యలు దాడులు తప్పుడు కేసులతో బీసీలపై కొనసాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలను సంఘటితమై ఎదిరిద్దామంటూ పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం సమన్వయకర్త వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. మొవ్వ మండలం కాజ గ్రామంలో జరిగిన జయహో బీసీ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమార్ రాజా జగన్ రెడ్డి నిప్పులు చెరిగారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో బీసీలకు ఆయన చేసిన మేలు ఏమీ లేకపోయినా వారి హక్కులని అధికారాలను లాక్కొని వారి జీవితాలను నాశనం చేశాడని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు(బుల్లయ్య), రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, నియోజకవర్గ పరిశీలకులు కోట వీరబాబు, బచ్చుల బోసు, కృష్ణాజిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నన్నప నేని వీరేంద్ర, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు వీరంకి పరుశురాం, మండల అధ్యక్ష కార్యదర్శులు రామలింగేశ్వర రావు, వీరంకితులసీదాసు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శం

విశాలాంధ్ర-కూచిపూడి : సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రారంభించారు వాలంటీర్ల వ్యవస్థ ,సచివాల వ్యవస్థ పలువురికి ఆదర్శంగా నిలిచాయని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మొవ్వమండలం భట్ల పెనుమర్రు గ్రామంలో 43 లక్షల రూపాయలకు పైగా ప్రభుత్వ నిధులతో నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని గురువారం సాయంత్రం ప్రారంభించి ప్రసంగించారు. సర్పంచ్ మట్టా ఇందిర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జిల్లా పరిషత్ కోప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు, మండలం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, ఉప సర్పంచ్ చలసాని వెంకటరత్నం, ఎండిఓ జి సుధాప్రవీణ్,తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ బి రామారావు, పంచాయతీ కార్యదర్శి దేగల ఝాన్సీ లక్ష్మి సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచులు , సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

మంత్రిని కలిసిన పీఏసీఎస్ చైర్మన్

విశాలాంధ్ర-పెడన : పెడన మండలం చేవేంద్ర పిఏసిఎస్ చైర్మన్ గా నల్లమోతు శ్రీనివాసరావు ఎన్నికైన సందర్భంగా గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గరికిపాటి రామానాయుడు, మండల పార్టీ ప్రెసిడెంట్కొండవీటి నాగబాబు, కార్యదర్శి సాంబశివరావు, ఎంపీటీసీ అంకెం. గిరిబాబు, ఎంపీటీసీ గందం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలో రూ.9 లక్షలు స్వాధీనం

విశాలాంధ్ర-పమిడిముక్కల: యాకమూరు పోలీసు చెక్ పోస్టు వద్ద ఏలాంటి పత్రాలు లేని రూ.9 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పమిడిముక్కల సి.ఐ. కిషోర్ బాబు తెలిపారు.గురువారం పోలీసు తనిఖీ లో భాగంగా యాకమూరు పోలీసు చెక్ పోస్టు వద్ద కార్లు తనిఖీ చేస్తుండగా ఏలాంటి పత్రాలు లేని రూ.9లక్షల నగదు స్వాధీనం చేసుకుని తోట్లవల్లూరు స్టేషన్ లో ఉంచామని తనిఖీ కార్యక్రమంలో తోట్లవల్లూరు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారని కిషోర్ బాబు తెలిపారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట వార్డు నెంబర్లు ధర్నా

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం పంచాయతీ వార్డు నెంబర్స్ గురువారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు పంచాయతీకి సంబంధించిన డబ్బింగ్ యార్డు సమస్యను పరిష్కరించాల్సిందిగా స్థలం కేటాయించాలని పెద్దపెద్ద నినాదాలు చేశారు పంచాయితీ కార్మికులు చెత్త సేకరణలో అలసత్వం చేస్తున్నారని ట్రాక్టర్ల పై వెళ్తూ పైన తారుపల్ల వేయకుండా వెళ్ళటం వల్ల సగం చెత్త దారిలో పడిపోతున్నాయని ఆరోపించారు స్థలం కేటాయించాలని ఎమ్మార్వో నరసింహారావుని కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలోఎంపీటీసీ సభ్యులు మద్దినేని వెంకటేస్వశరవు ,పడమట రంగారావు, వార్డు సభ్యులు సూరం విజయలక్ష్మి, సకూర్ ఉదయ్, కుమార్ ,తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయ సంఘాల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 28వ తారీఖున జరిగే మొవ్వ పంచాయతీ సమితి టీచర్స్ కోపరేటివ్ సొసైటీ ఎన్నికలలో ఏడు డైరెక్టర్ల స్థానాలకు పోటీ చేస్తున్న ఏపీటీఎఫ్ అభ్యర్థులు గురువారంప్రచారాన్ని నిర్వహించి తమ ప్యానెల్.నుగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.వి. రామారావు, పి సత్యనారాయణ , నాగ ప్రసాద్, పి శివాజీ, ఆలూరు సురేష్, లంకపల్లి శ్రీనివాసరావు తదితరులు అభ్యర్థులతో పాటు పాల్గొని పాఠశాలలో ప్రచారం నిర్వహించారు.

'ఆరోగ్యశ్రీ'కి పెద్దపీట : కటకం

విశాలాంధ-పెడన : రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి పెద్దపీట వేస్తున్నారని సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మున్సిపల్ పరిధిలో ఆరవ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు లక్షల రూపాయలు ఉన్న వైయస్సార్ ఆరోగ్యశ్రీ పరిధిని 25 లక్షల రూపాయలకు పెంచారని, ఈ నగదు ద్వారా ఎటువంటి అనారోగ్య సమస్య ఏర్పడిన కార్పొరేట్ వైద్యశాలలో రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. వైయస్సార్ పార్టీ మైనార్టీ విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తున్న వైఎస్ జగన్ కు మనమంతా అండగా ఉండి రెండోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ సిటిజెన్లు రౌతుల వెంకటేశ్వరరావు, మొహమ్మద్ సమీవుల్ల, అబ్దుల్ రహీమ్ లకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు బందారు మల్లికార్జున రావు, 17 వ వార్డ్ కౌన్సిలర్ మెట్ల గోపి ప్రసాద్, వైసిపి నాయకులు రౌతుల ప్రసాద్, ఎండి ఇలియాస్, కోడూరి శ్రీనివాసరావు, పామర్తి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

పోలీసుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కూచిపూడి ఎస్సై డి సందీప్ మరియు స్టేషన్లో పనిచేసే సిబ్బంది కలిసి సేకరించిన నిధులు 35 వేల రూపాయలు ఇటీవల అనారోగ్యంతోచనిపోయిన మేడూరిజస్వంత్ రావు(పిసి 12 65)కుటుంబానికి గురువారంవి. సుభాకర్ చేతుల మీదగా పీసి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి కుటుంబానికి ఏ సమయంలో అయినా ఎలాంటి సహాయమైనా చేస్తామని భరోసా కల్పించారు.

నత్త నడకన కులగణన

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 28వ తేదీతో పూర్తి కావలసిన కులగణనసర్వేకు సర్వర్. సమస్య పట్టిపీడ స్తోంది. దీనితో రోజుకు 20 నుంచి 30 కుటుంబాలను సర్వే చేసే సిబ్బంది పద కుటుంబాలకే నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది.మొవ్వ మండలంలోని 16 సచివాలయాలలో పరిస్థితి ఇంచుమించుగా ఇలాగే ఉంది. సర్వర్ ప్రాబ్లంతో ఈ సర్వే నత్తనడక నడుస్తోందని సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గగ్గోలు పెడుతున్నారు. అయితే రాత్రిపూట సర్వర్ సేవలు బాగుండడంతోకొంతమంది సిబ్బంది ఆయా కుటుంబాలు ఇళ్లకు వెళ్లి సర్వే నిర్వహించడం గమనార్హం దీనిలో భాగంగానే గురువారం ఉదయం ఐదు గంటలకు పెదపూడి సచివాలయ పరిధిలోని యద్దనపూడి గ్రామంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ ఆంజనేయులు వాలంటీర్లతో కలిసి సర్వే నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సర్వే కార్యక్రమం వాయిదా పడింది. మండలంలో ఈనెల 19 న ప్రారంభమైన ఈ కులగణనసర్వే 18,763 కుటుంబాలను నిర్వహించటానికి సచివాలయ సిబ్బంది శ్రీకారం చుట్టారు. మరొక మూడు రోజుల్లో దూరశాతం పూర్తయ్యే అవకాశాలు ఉంటాయని అనుమానాలను సిబ్బంది వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం సర్వర్ స్లోగా ఉండటంతో సర్వే సేకరణ తాబేలు నడక నడుస్తుందని వాపోతున్నారు.

ఎస్ఐకి ఎంపీపీ సత్కారం

విశాలాంధ్ర-పెదపారుపూడి : గత కొంతకాలంగా స్థానిక మండల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి సాధారణ బదిలీపై కాకినాడ వెళుతున్న మహిళ ఎస్సై పల్లా నాగ కళ్యాణి ని పెదపారుపూడి ఎంపీపీ గోగం సురేష్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, నాయకులు పొనుగు మాటి సువర్ణ రాజు, నామా వెంకటేశ్వరరావు, లు పుష్ప గుచ్చాలు ఇచ్చి శాలువాలతో గురువారం సత్కరించారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన **కందుల నాగజ్యోతి, భర్త నాగరాజు,** తెంపల్లి కాపురస్తులు సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది.

నా క్లయింటుకు చెందిన తెంపల్లి గ్రామ **రీ.సర్వే 169/3లో 0.2 1/2** సెంట్ల మెరక ఖాళీ స్థలమునకు చెందిన డాక్యుమెంట్ **నెం. 5410/2008గా** గన్నవరం రిజిష్టరు ఆఫీసులో రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ ఈ నెల 10వ తేదీన తెంపల్లి నుండి గన్నవరం వచ్చుచుండగా పోయినవి. కావున సదరు డాక్యుమెంట్ దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సుకుగాని, ఫోన్ నెంబరుకు గాని తెలియపర్చగలరు.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరిగినా నా క్లయింటును బైండు చేయజాలవని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

బత్తిన హరిరామ్, న్యాయవాది
బాబురావు వీధి, నాయుడుపేట,
కృష్ణలంక, విజయవాడ.
సెల్ : 9866160097, 9030959599

అకాల వర్షంతో రైతుల బెంబేలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోని కొన్ని గ్రామాలలో గురువారం సాయంత్రం ఆకస్మికంగా కురిసిన వర్షం రైతులను బెంబేలెత్తించింది. ధాన్యం కుప్పలు నూర్పిడి చేసుకుంటున్న రైతులకు ఈ వర్షం తీవ్ర విఘాతం ఏర్పడింది. ఒక్కసారిగా రైతుల పడరాని పాట్లు పడ్డారు. ఈనేపథ్యంలో హడావిడిగా మైనపుపరదాలు తెప్పించి ధాన్యం రాశులమీద తడవకుండా కప్పించే పనిలో నిమగ్నమైనారు.

ఆడుదాం.. ఆంధ్రా కబడ్డీ విజేతగా...

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఆడుదాం.. ఆంధ్రా నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ ఆట లో పురుషులు, మహిళా జట్లు విజేత గా పమిడిముక్కల మండలం కైవసం చేసుకుందని డి.ఎల్.డి.ఓ. ఎ.ఎస్.వి.నాంచార రావు తెలిపారు.గురువారం పామర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నియోజకవర్గ స్థాయిలో జరిగిన పురుషుల కబడ్డీ పోటీల్లో మొవ్వ మండలం జట్టు పై పమిడిముక్కల మండలం జట్టు , మహిళా కబడ్డీ ఆట లో తోట్లవల్లూరు మండలం జట్టు పై పమిడిముక్కల మండలం జట్టు విజేతలు గా నిలిచారని నాంచార రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పామర్రు యంపిడిఓ రామకృష్ణ, క్రీడలు పరిశీలకులు కళ్యాణి, వ్యాయామ ఉపాధ్యాయుల ఆనంద రావు బాల స్వామి పి.రవీంద్ర బాబు ఎ.రామారావు, చందు ,ఇ వి.నారాయణ పాల్గొన్నారు.విజేతలైన వారికి ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ చేతులు మీదుగా బహుమతులు అందజేస్తారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా విజేతలైన టీం లకు వైఎస్ యంపిపి కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య మామ్మిళ్ళపల్లి సర్పంచ్ ఎ.సుబ్రమణ్యం అభినందనలు తెలిపారు.

28వ వార్డులో చంద్రబాబుతోనే భవిష్యత్

విశాలాంధ్ర-గుడివాడ : టిడిపి ఇంన్‌చార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గురువారం స్థానిక 28వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మజా మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్మాకరరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాకరాల సురేష్, పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, పట్టణ కార్యదర్శి పోలాసి ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు కాటి విశాలి, శొంఠి రామకృష్ణ, పొట్లూరి కృష్ణారావు, జనసేన పట్టణాధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, నాయకులు గోర్జి సత్యనారాయణ, పులవర్తి డేవిడ్, కొడాలి రాజా, రెడ్డి అప్పారావు, కర్రా జయశ్రీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుతేజం ఉమా శంకర్ చౌదరి మృతి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంని వడ్లమన్నాడు గ్రామ పంచాయితీని ప్రగతి పథంలో నడిపి, చీకట్లో మగ్గుతున్న బడుగు బలహీన వర్గాలకు వెలుగులు పంచిన కానూరి శివాజీ తనయులు, 15 ఏళ్ళు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గణనీయ సేవలు అందించిన కానూరి వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి సహోదరులు తెలుగు తేజం కానూరి ఉమా శంకర్ చౌదరి గురువారం మృతిచెందారు. వడ్లమన్నాడు ప్రాంత వాసులను కలచి వేసిందంటూ మండల పరిషత్ మాజీఉపాధ్యక్షులు బెల్లంకొండ ఏడుకొండలు, తదితర టిడిపి శ్రేణులు నివాళులు అర్పిస్తూ, కానూరి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ది క్లాత్ మర్చంట్ అసోసియేషన్ (వస్త్రలత)లో పార్టీ నిధి వసూళ్లు చేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ, నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, నక్కా వీరభద్రరావు, భాస్కరరావు, చీపిళ్ల సత్యనారాయణ

సోషలిజమే విద్వేష రాజకీయాలకు పరిష్కారం

అక్కినేని వనజ

విశాలాంధ్ర-విజయవాడ(పాయకాపురం) : భారతదేశంలో మతోన్మాద, సామ్రాజ్యవాద శక్తులు విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్న తరుణంలో దేశ సుస్థిరతకు లెనిన్ చూపిన సోషలిజమే మార్గమని సీపీఐ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. సోషలిస్టు వ్యవస్థాపకులు విఐ లెనిన్ 100వ వర్ధంతి సందర్భంగా గురువారం లెనిన్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పి.చంద్రానాయక్ ఆధ్వర్యంలో లెనిన్‌ను స్మరించుకుంటూ 5వ రోజు కార్యక్రమాలలో భాగంగా కళాకారులు ప్రదర్శించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సభలో అక్కినేని వనజ మాట్లాడుతూ భారతదేశంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ముందుకు వెళ్ళటం కమ్యూనిస్టుల ముందున్న సవాలని అన్నారు. లెనిన్ రూపొందించిన సోషలిస్టు ప్రణాళికను అనుసరించి సవాళ్ళను అధికమిస్తామని అన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలకు సమాన భాగస్వామ్యం కల్పించడంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని కార్లమార్క్స్, లెనిన్ బలంగా విశ్వశించారని అన్నారు. బ్రిటన్‌లో మహిళలకు ఓటు మక్కు కోసం 129 సంవత్సరాలుగా జరిగిన పోరాటానికి లెనిన్ మద్దకుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ పద్మావతి, జర్నలిస్టు వడ్లమూడి పద్మావతి, ప్రజానాట్యమండలి సభ్యులు ఎస్.అనిల్, ఆర్.పిచ్చయ్య, ఎ.జగన్, అప్పన్న, ఆషా, సుదర్శనరాజు, యు.జమిందార్, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

ఏఐవైఎఫ్ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తిరువూరు: యువత ముందున్న సవాళ్లపై ఈనెల 29వ తేదీన విజయవాడలో జరిగే అఖిల భారత యువజన సమైఖ్య రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తిరువూరు సుంకర వీరభద్ర రావు భవన్లో యువజన సమైక్య గోడపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే సుభాని, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు మాలపాటి ఉదయ్, తిరువూరు పట్టణ ఏఐవైఎఫ్ నాయకులు నరసింహ, పల్లపు మురళి ,భక్తుల వెంకటేష్ ,కాంతారావు హసన్ , రామారావు,నాని తదితరులు పాల్గొన్నారు.

వట్టికొండ నాగేశ్వరావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-వీరులపాడు: కామ్రేడ్ వట్టికొండ నాగేశ్వరావు 29 వ వర్ధంతి వేడుకలను ఈ నెల 31 వ తేదీన ఘనంగా నిర్వహించాలని వీరులపాడు మండల సీపీఐ కార్యవర్గ సమావేశంలో సీపీఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించారు. 31న నిర్వహించే కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. మొదటగా కామ్రేడ్ వట్టికొండ నాగేశ్వరరావు విగ్రహానికి నివాళులు అర్పించి అనంతరం వీరులపాడు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు,తరువాత బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో వాసిరెడ్డి రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ అల్లూరి దుర్గయ్య, వట్టికొండ చంద్రమోహన్, షేక్ మాబు సుభాని, షేక్ గుల్ మొహమ్మద్, వాసిరెడ్డి నరసింహారావు, వాసిరెడ్డి రాము,వాసిరెడ్డి సాంబశివరావు,చేకూరి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం ఫిట్జీ ఫార్చ్యూనేట్ 40

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ నెల 28, ఫిబ్రవరి 4 తేదీల్లో ఫిట్జీ ఫార్చ్యూనేట్ 40 ఎంపిక పరీక్షను దేశమంతటా నిర్వహించనున్నారు. ఎంపిక చేయబడిన విద్యార్థులకు దేశంలోని ఐఐటీలు, ఇతర ప్రతిష్టాత్మకమైన ఇంజినీరింగ్ కళాశాలలకు సిద్ధం కావడానికి 100 శాతం స్కాలర్‌షిప్, ఉచిత హాస్టల్ సౌకర్యం అందించబడుతుంది. ఫార్చ్యూనేట్ 40 త్వరలో 9, 11 తరగతుల్లోకి ప్రవేశించబోయే విద్యార్థులు, మరీ ముఖ్యంగా వారి తల్లిదండ్రులు నెలకు రూ.10 వేల కంటే తక్కువ సంపాదిస్తున్న వారైతే, ఆ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఉచిత విద్య, ఉచిత హాస్టల్ అందించడం ద్వారా ఫిట్జీ ఈ ప్రతిభావంతులైన విద్యార్థులకు వారి కలల లక్ష్యాన్ని సాధించడానికి మద్దతు ఇస్తుందని ఫిట్జీ ద్వారకా సెంటర్ మేనేజింగ్ పార్టనర్, హెడ్ వినోద్ కుమార్ అగర్వాల్ పేర్కొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందింది. ఈ ఘటన విజయవాడ పాయకాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నగరానికి చెందిన తేజస్వీ(24), పాయకాపురంకు చెందిన వెంకటేష్‌తో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఏడాదిన్నర ఒక బాబు సంతానం. భర్త సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు ఈనెల 20వతేదీన భర్త ఉద్యోగం పని మీద పూణే వెళ్లాడు. తేజస్వీ తల్లి పిల్లాడిని తీసుకుని భవనం పై ఆడిస్తుంది. ఇంట్లోకి వెళ్లిన తేజస్వీ ఎంతసేపటికి భవనం పైకి రాకపోయేసరికి కిందకు వెళ్లి తల్లి చూసేసరికి తేజస్వీ ఫ్యానుకు ఉరేసుకుని వెలాడుతూ కనిపించింది. స్థానికులు సహాయంతో కిందకు దింపారు. అప్పటికే ఆమె మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరకుని వివరాలు సేకరించారు. భార్యభర్తల మనస్పర్ధలతో ఆత్మహత్యకు పాల్పడి ఉండోచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యమం

29న ఏఐవైఎఫ్ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి : గోవింద రాజులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 29 వ తేదీన విజయవాడ గాంధీనగర్, హనుమంతరాయ గ్రంథాలయంలో జరుగునున్న అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా రాష్ట్ర యువజన సమ్మేళనం ని జయప్రదం చేయాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి లంకా గోవింద రాజులు కోరారు. విజయవాడ 1వ డివిజన్, లెనిన్ నగర్, చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఉద్యమిస్తోంది అన్నారు. నిరుద్యోగులు యువతలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, సమానత్వాన్ని, నెలకొల్పడానికి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు లాంటి అమరవీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని (ఏఐవైఎఫ్) 64 సంవత్సరాలుగా యువజన హక్కులు సాధన కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ సమరశీల యువజన ఉద్యమాల వేదికగా ముందుకు సాగుతుందని. తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలనీ పోరాడుతున్నదనీ అన్నారు. వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా రాష్ట్ర యువజన సమ్మేళనం లో మెగా డిఎస్సీ విడుదల చేయాలని,ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని , సమగ్ర యువజన విధానం అమలు స్థానిక సమస్యలు జిల్లాల అభివృద్ధి చేపట్టవలసిన అటువంటి ఉద్యమ కార్యక్రమాల మీద చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోస్టర్ విడుదల లో నగర సహాయ కార్యదర్శి ఐ ఆంజనేయులు, నగర ఉపాధ్యక్షులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, నాయకులు ఈ పి ప్రసాద్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ 47వ డివిజన్‌లో త్రాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని మాజీ కార్పొరేటర్, సీపీఐ నగర కార్యవర్గసభ్యులు డీ.వీ.రమణబాబు అన్నారు. గురువారం టేనర్‌పేట వాటర్ పంపింగ్ హౌస్ వద్ద ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. త్రాగునీరు అందించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీ.వీ.రమణబాబు మాట్లాడుతూ 47,48వ డివిజన్‌లో రెండు నెలల నుంచి అధికారులు త్రాగునీరు అందించాలేకపోతున్నారని అన్నారు. ఈ సమస్య రెండు నెలల నుంచి ఉన్న కానీ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ తీవ్రమైన త్రాగునీరు సమస్యపై అధికారులకు వారం రోజుల క్రితం సీపీఐ ఫిర్యాదు చేయగా, తూతూమంత్రంగా నీళ్ల ట్యాంకుల ద్వారా నీరు అందించి చేతులు దులుపుకున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి త్రాగునీటి సమస్య పరిష్కారించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కమ్యూనిస్టు పార్టీ ఆందోళనకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఆర్.యాకోబ్, 47వ డివిజన్ కార్యదర్శి మికాయిల్, డివిజన్ నాయకులు రత్నశేఖర్, పేరం వెంకటేశ్వరరావు, జీ.యేసు, సీహెచ్.బెనర్జీ, పి.నరసింహారావు, కే.దుర్గ, ఎస్.మరియమ్మ, ఆర్.ఉమ, లక్ష్మీ, మరుపిళ్ళ సూరిబాబు, పేరం సుజాత, రాజీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారావు ఘన నివాళి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐతే రాజు చిన్నారావు 13వ వర్ధంతి సందర్భంగా 1 వ డివిజన్లో ఆయన చిత్రపటానికి సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనందరావు పూల దండ వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమానికి ఐ. ఆంజనేయులు అధ్యక్ష వహించగా నగర ఏఐవైఎఫ్ కార్యదర్శి లంకా గోవిందరాజులు, ఉపాధ్యక్షులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, బేవర శ్రీను, యేసు, సింహాచలం.దేవుళ్ళు .కృష్ణ.దశరథ కళ్యాణ్. రమణ.దుర్గారావు. వెంకన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక ఐజీఎం స్టేడియంలో నిర్వహించిన ఫుల్‌డ్రెస్ రిహార్సల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి అజయ్‌జైన్, ఏపీఎస్‌పీ బెటాలియాన్ ఏడీజీ శంకర్‌బ్రాత భక్షి, ప్రోటోకాల్ డైరెక్టర్, జీఏడీ డిప్యూటీ సెక్రటరీ బాలాసుబ్రమణ్యంరెడ్డి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కంర్, నగర పోలిస్ కమిషనర్ కాంతి రాణా టాటా తదితరులు గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఉదయం 8.51 నిమిషాలకు రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, 8.55 నిమిషాలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, 8.56 నిమిషాలకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన నాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాకూర్, 5.57 నిమిషాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, 8.58 నిమిషాలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. ఈ వేడుకల్లో ఇండియన్ ఆర్మీ, సెంట్రల్ రిజర్వు పోలీస్, తమిళనాడు రాష్ట్ర పోలీస్, కర్నూల్ ఏపీఎస్‌పీ 2వ బెటాలియన్, విజయగనరం ఏపీఎస్‌పీ 5వ బెటాలియన్, ఎన్‌సీసీ బాలురు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ బాలురు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, యూత్ రెడ్‌క్రాస్ విద్యార్థుల బృందాలు కవాతులో పాల్గొని కనువిందు చేయనుయన్నారు. కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, భకరాపేట, అనంతపురం, హైదరాబాద్ బెటాలియన్‌కు చెందిన పోలీసులు బ్రాస్‌బ్యాండ్. ఇండియన్ ఆర్మీ, మంగళగిరి ఏపీఎస్‌పీ బెటాలియన్ పైపు బ్యాండ్ ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు.

రిపబ్లిక్ డే వేడుకలకు పటిష్ట బందోబస్తు : సీపీ కాంతి రాణా టాటా

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): రిపబ్లిక్ డే వేడుకలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను కాంతి రాణా గురువారం పరిశీలించారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగబోవు రిపబ్లిక్ డే వేడుకల పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు, ఇతర శాఖల అధికారులతో కలిసి స్టేడియంలో జరుగుతున్న పూర్తి ట్రయిల్ రన్ ను పర్యవేక్షించారు. స్టేడియం నందు కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లపై, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పోలీస్ పరేడ్ ను, శకటాల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా కాంతి రాణా మాట్లాడుతూ ట్రాఫిక్ మళ్ళింపులు ఉంటాయని, ఈ కార్యక్రమమునకు సుమారు 5వేల మంది స్కూల్ విద్యార్థులు హాజరవుతారని, వీటికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, సెక్యూరిటీ మొదలగు విభాగాల నుండి మొత్తం 1600 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో ఈ బందోబస్త్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు విశాల్‌గున్ని, అజిత వేజెండ్ల, మోకా సత్తిబాబు, ఎమ్మెల్సీ తలశీల రాఘరామ్, ఏడీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలో ట్రాఫిక్ మళ్లించినట్టు సీపీ కాంతి రాణా పేర్కొన్నారు. ఈనెల 26వతేదీన ఉదయం 8:30గంటల నుంచి 10:40గంటల వరకు ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరగనున్న భారత గణతంత్ర దినోత్సవానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మంత్రులు ఇతర ప్రముఖులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వివిధ మార్గాల్లో ట్రాఫిక్ మళ్లించారు. కంట్రోల్ వైపు నుంచి బెంజ్ సర్కిల్ వెళ్లే వాహనాలు అన్నీ.. ఏలూరు రోడ్డు మీదుగా స్వర్ణప్యాలెస్, దీప్తి సెంటర్, పుష్పాహోటల్, జమ్మిచెట్టు సెంటర్, సిద్దార్ధ జంక్షన్ మీదుగా బెంజ్ సర్కిల్‌కు చేరుకుంటాయి. ఆర్టీసీ వై జంక్షన్ నుంచి బందర్ లాకులు, రాఘవయ్యపార్క్, పాత ఫైర్ స్టేషన్, అమెరిన్ హాస్పటల్, మసీదు రోడ్డు, నేతాజీ బ్రిడ్జి మీదుగా బెంజ్ సర్కిల్‌కు చేరుకుంంటాయి. బెంజిసర్కిల్ వైపు నుంచి వచ్చే వాహనాలు ... ఫకీర్ గూడెం, స్క్యూబ్రిడ్జి,ఆర్టీసీ బస్టాండ్ వాహనాలు మళ్లించారు. రెడ్ సర్కిల్ నుంచి ఆర్టీఏ జంక్షన్, శిఖామణి సెంటర్, నుంచి వెటనరీ జంక్షన్ వరకు ఎలాంటి వాహనాలు అనుమతిలేదు.

ఆర్టీసీ బస్సులు ....మళ్లింపు

ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు బస్టాండ్ నుంచి బెంజిసర్కిల్ వరకు ఆర్టీసీ బస్సులకు అనుమతిలేదు. ఐదవ నంబర్ రోడ్డు, ఏలూరు రోడ్డులోని వెళ్లే ఆర్టీసీ బస్సులు ఎక్కి బెంజిసర్కిల్‌కు ప్రయాణికులు చేరుకుంటారు. పార్కింగ్ ... సిద్దార్ధ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్, బిషప్ అజరయ్య స్కూల్ గ్రౌండ్‌లలో పార్కింగ్‌కు ఏర్పాటు చేశారు.

తిరుపతమ్మ హుండీల ఆదాయం రూ.1.21 కోట్లు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం గురువారం పాలక మండలి చైర్మన్ జంగాల. శ్రీనివాస్. ఆలయ కార్యనిర్వాహణా ధికారి. కె. రమేష్ నాయు డు.జగ్గయ్యపేట గ్రూప్ టెంపుల్ కార్యనిర్వాహణా ధికారి. సి. జయ ప్రకాష్ బాబు పర్యవేక్షణ లో హుండీల లెక్కింపు నిర్వహించడం జరిగింది.117 రోజులకు భక్తులచేసర్పించ బడిన కానుకలు.1 కోటి 21 లక్ష 59 వేల 30 రూపాయలువచ్చినట్లు అధికారులు తెలిపారు. అలాగే విదేశీ నగదు యూ ఎస్ ఏ.80..ఏ యూ ఎస్..50..ప్యూర్ దాలర్స్.. 5..మిశ్రమ బంగారం 37 గ్రాములు..మిశ్రమ వెండి 720.. గ్రాములు..అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు యూనియన్ బ్యాంక్ వారు. అనిగండ్ల పాడు. కెనరా బ్యాంక్ వారు. పరిటాల. శ్రీ దుర్గ శివ సాయి సేవా సంఘం వారు హెూంగార్డ్స్. మరియు గ్రామస్తులు.ఆలయ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Madupalli Sobhanadrishwara Rao (Old Name) S/o. Madupalli Venkata Balaramakrishnaiah Residing at FF-2, Sneha Towers, Tikkle Road, Syamnagar Vijayawada - 520010.

I changed my name to **MADUPALLI SOBHANADRISWARA RAO** (New Name) Hence forth I will be known as **MADUPALLI SOBHANADRISWARA RAO**

యంగ్ ఇండియా సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కంచికచర్ల: విజయవాడలో జరిగే యంగ్ ఇండియా సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ రైతు పేట స్థానిక సి ఆర్ భవన్ లో గోడ పత్రికల ను ఏఐవైఎఫ్ నాయకులు గోడపత్రికలు విడుదల చేశారు. అనంతరం నందిగామ నియోజకవర్గ ఏఐవైఎఫ్ కార్యదర్శి మన్నే హనుమంతరావు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిరుద్యోగ వ్యతిరేఖ విధానాలను యువతకు వివరించి యువతను చైతన్యం చేసి, కేంద్రంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయడానికి, విద్య, వైద్యం, ఉపాధి హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేఖంగా పోరాటాలకు సిద్దమై మన హక్కులను కాపాడు కోవడం కోసం యువత నడుం బిగించాలని దేశం వెలిగిపోతుందని భ్రమలోకి మనల్ని నెట్టి వేస్తున్న పాలకులకు కనువిప్పు కలిగేలా ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మౌలాలి ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉప్పుటూరి అరుణ్ కుమార్, రామకృష్ణ, నాగేశ్వరరావు, కాజా పాల్గొన్నారు.

విస్సన్నపేటలో ఎంపీ నాని పర్యటన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) గురువారం విస్సన్నపేట మండలంలో పర్యటించారు. తొలుత మండలంలోని కొండపర్వ మల్లయ్యస్వామి దేవాలయం వద్ద, సమీపంలోనే ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుట్రేల చేరుకుని మారెమ్మ అమ్మవారి దేవాలయంలో పూజలు చేశారు. అక్కడి నుంచి తిరువూరులో జరిగే సమీక్షా సమావేశానికి తరలివెళ్లారు. ఆయనతోపాటు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాస్, తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, మండల నాయకులు నెక్కళపు కుటుంబరావు, నెక్కళపు సుబ్బారావు, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయడం ప్రతి పౌరుడి ప్రధాన బాధ్యత

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఓటు వేయడం ప్రతి పౌరుడి ప్రధాన బాధ్యత అని డిఆర్ఎం నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు.రైల్వే డివిజన్‌లో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.డివిజన్ కార్యాలయం వద్ద డిఆర్ఎం అధికారులు-సిబ్బందికి జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి గమనాన్ని నిర్దేశించడంలో పౌరులంతా తప్పనిసరిగా ఓట్లు వినియోగించుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. వారి కుటుంబాలు, స్నేహితుల నుండి కొత్తగా అర్హత పొందిన ఓటర్లందరూ కూడా నమోదు చేసుకున్నారని వారు తమ మొదటి ఓటును బాధ్యతాయుతంగా వేయాలని సిబ్బందిని ఆయన కోరారు. ఓటు అనే విలువ కట్టలేని పరికరం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఫస్ట్ మెస్సీయ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఫస్ట్ మెస్సీయ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం ప్రసాదంపాడులోని ఎస్ఈఆర్ సెంటర్‌లో కామినేని హాస్పటల్స్ ఇతర వైద్యులు సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఫస్ట్ మెస్సీయ ఫెలోషిప్ కార్యనిర్వాహకులు డాక్టర్ సజ్జా ప్రసాదరావు ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 450 మంది పేద ప్రజలకు వైద్య నిపుణుల ద్వారా గుండె, ఊపిరితిత్తులు, దంత, కీళ్ళ వ్యాధులు,గైనకాలజీ, నేత్ర పరీక్షలు ఇతర సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనేక మంది రోగులు వైద్య సలహాలు,సూచనలు పొందారు. ఈ సంస్థ ద్వారా కుట్టుమిషన్లు, కావాల్సిన వారికి దస్తులు, ఆహారం ఉచితంగా అందించారు. రానున్న రోజుల్లో మరిన్ని మెగా వైద్య శిబిరాలను ఏర్పాట్లు చేస్తామని నిర్వహకులు తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వైద్యులు ప్రమోద్ (ఆర్థో), మాధురిత(గైనిక్), ప్రభు కుమార్(జనరల్), జమీల్ అహ్మద్ (జనరల్), కిరణ్‌కుమార్ (పల్మనాలజీ), లీలా కృష్ణ మోహన్ (కృష్ణ సాయి డెంటల్), నాగ వజ్ర కుమార్, దివ్య, జాషువా, చైతన్య, వాసన్ ఐ కేర్ వైద్య బృందం, వాలంటీర్లకు మెస్సీయ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు సజ్జా ఎలియాజరు, కన్వీనర్ కోడూరు శ్రీనివాసరావు సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

సీనియర్ సిటిజన్‌కి సన్మానం

విశాలాంధ్ర-వీరులపాడు: జాతీయ ఓటర్ల దినోత్సవం ఉద్దేశ్యం దేశంలోని పౌరులకు ఓటు పట్ల అవగాహన కల్పించడం, వారు ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం అని వీరులపాడు మండల తహశీల్దార్ బి. ఆశయ్య పేర్కొన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరిచుకొని మండల కేంద్రం జుజ్జూరు లోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో గురువారం సీనియర్ సిటిజన్స్ కు తహశీల్దార్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పౌరులు ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని, ఓటు గుర్తింపు లేని వ్యక్తులకు కూడా జాతీయ ఓటరు దినోత్సవం ద్వారా అవగాహన కలుగుతుందని ఆయన అన్నారు. నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం కావడంతో భారత ఎన్నికల సంఘం జాతీయ వేదికపై అనేక రకాల కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంలో భాగంగానే సీనియర్ సిటిజన్స్ కి సన్మానం చెయ్యటం జరిగిందని తహశీల్దార్ అన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఓ గౌస్,వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్‌పై అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు : జేసీ పీ.సంపత్ కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలోని కొంతమంది వంట గ్యాస్ పంపిణీదారులు వినియోగదారుల నుంచి బిల్లులో సూచించిన మొత్తం కంటే ఎక్కువ సొమ్ము డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పీ.సంపత్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల వినియోగదారుల నుంచి ఈ మేరకు ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. వంటకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్‌కు బిల్లులోని మొత్తం కంటే అధికంగా వినియోగదారులు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎలాంటి అదనపు రవాణా చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని, ఎవరైనా అధిక మొత్తంను డిమాండ్ చేస్తే వినియోగదారులు టోల్ ఫ్రీ నంబరు 196 లేదా 18002333555కు ఫిర్యాదు చేయాలని చెప్పారు. అలాగే గ్యాస్ సిలిండర్‌లోని గ్యాస్ బరువుపై అనుమానం ఉంటే డెలివరీ బాయ్ వద్దవున్న తూకం పరికరాలు ద్వారా సరి చూసుకునే హక్కు వినియోగదారులకు ఉందన్నారు.

IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE: AT VIJAYAWADA

I.P. No. 19/2022

Between:

1. Katram Venkateswara Rao
2. Katram Vithal Rao
3. Katram Jyostna
4. Katram Naga Ratna Kumari
5. Sudhabattula Satyanarayana
6. Sudhabattula Leela Kumari
7. Bellapu Srikanth Babu

- Petitioners

And

1. Kona Srilatha, 2. Kona Sowjanya
3. Kona Sai Nandan,
4. Kona Saranya
(Defendant Nos. 3 and 4 being minors Rep. by their mother and natural Guardian, Smt. Kona Srilatha)
5. Desareddy Srinivasa Rao

- Respondents

Address: Respondent No.2: **Kona Sowjanya,** D/o. (late) Kona Ramu, Properties, residing at D.No.16-5, Sri Venkateswara Old Gunnis Merchants, Beside Travelers Bungalow, Kankipadu, Krishna District.

పై నెంబర్ ఇన్సోల్వెన్సీ పిటీషన్‌లో రెండోవ రెస్పాండెంట్‌కి నోటీసులు శ్రీకోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసియున్నారు. కావున సదరు రెండోవ రెస్పాండెంట్ అయిన కోనా సౌజన్య, ది. **20-02-2024** వ తేదీన ఉదయం గం **10-30** నిమిషాలకు శ్రీకోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : **20-02-2024**

T.BHAIRRAJU, ADVOCATE, Flat No.GF-1, MAK Grandeur, Brahmaiahpantulu Street, Satyanarayanapuram, Vijayawada-520011. Ph.No.9848263285

విజయవాడలో మూడు సీట్లు వైసీపీ గెలవాలి

- మల్లాది విష్ణుకు ఉన్నతమైన బాధ్యతలు అప్పగిస్తాం
- సెంట్రల్‌లో వెలంపల్లి కార్యాలయంలో ప్రారంభోత్సవంలో సజ్జల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడలో మూడు సీట్లు వైసీపీ గెలవాలని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణ అన్నారు. గురువారం విజయవాడ సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీలో వెలంపల్లి శ్రీనివాస్ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ విజయవాడలో అందరూ కలిసికట్టు పని చేసి మూడు సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణుకు ఉన్నతమైన బాధ్యతలు అప్పగిస్తామన్నారు. విష్ణు, వెలంపల్లి కలిసి సెంట్రల్ నియోజకవర్గంలో పని చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో పథకాలు అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ సమయంలో కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విష్ణుతో కలిసి ప్రజల మధ్య తిరుగూ వారి సమస్యలు పరిష్కారిస్తామన్నారు. కేశినేని నాని మాట్లాడుతూ తన కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని చంద్రబాబు తహ తహ లాడుతున్నారన్నారు. జగన్ హాయంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహూల్లా, మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి పేర్నినాని, ఎంపీ అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, సమన్వయకర్తలు దేవినేని అవినాష్, షేక్.ఆసీఫ్, స్వామిదాసు, మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, తదితర నేతలు పాల్గొన్నారు.

జీ తెలుగులోవరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ భగవంత్కేసరి, డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న యాక్షన్ఎంటర్టైనర్ భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ నెల 28వ తేదీన అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతోకలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీవేదికను జీ తెలుగు అందిస్తోందన్నారు. నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ హిట్ భగవంత్కేసరి 28వ తేది సాయంత్రం 5:30 గంటలకు మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగాసూపర్ జోడిప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీతెలుగులో మాత్రమే ప్రసారమవుతుందన్నారు. సక్సెస్ఫుల్ నాన్ఫిక్షన్ షోలతో అలరించిన జీ తెలుగు ఈఆదివారం సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడిని ప్రారంభిస్తోందనీ తెలిపారు. చాలా రోజుల విరామం తర్వాత ప్రముఖ యాంకర్ ఉదయ భాను జీతెలుగు సూపర్ జోడి షోతో రీఎంట్రీ ఇవ్వనున్నారన్నారు. ఈ షోకి న్యాయనిర్ణేతలుగా ఎవర్గ్రీన్నటి మీనా, ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘుమాస్టర్, హీరోయిన్శ్రీదేవి విజయ్ కుమార్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా జీ తెలుగు 'బనావో బేటీకో షేర్' కాంటెస్ట్నినిర్వహించనుందన్నారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్ప్రైజ్ గిఫ్ట్ని పొందుతారనీ వివారించారు.

మహీంద్రా నుంచి సుప్రో ప్రాఫిట్ ట్రక్ ఎక్సెల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్మాల్ కమర్షియల్ వెహికల్స్ లో మార్కెట్ లీడర్ గా ఉన్న మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్, డీజిల్, సీఎన్జీ డ్యుయో వేరియంట్లలో లభ్యమయ్యే కొత్త సుప్రో ప్రాఫిట్ ట్రక్ ఎక్సెల్ సిరీస్ ను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. సుప్రో ప్లాట్ ఫారమ్ విజయంపై ఆధారపడి తీర్చిదిద్దిన, ప్రాఫిట్ ట్రక్ ఎక్సెల్ సిరీస్ దాని అత్యుత్తమ శక్తి, అసాధారణమైన శైలి, అసమానమైన భద్రత, చాలా గొప్ప సౌకర్యాలతో చివరి మైలు కనెక్టివిటీని పునర్నిర్వచించటానికి రూపొందించబడింది.

మిర్చి కిక్స్ సహకారంతో 13వ ఎడిషన్ స్పెల్ బీ రీజనల్ ఫైనల్ ను నిర్వహించిన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ జీవిత బీమా సంస్థలలో ఒకటైన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, నగరంలో తమ స్పెల్ బీ - స్పెల్మాస్టర్స్ ఆఫ్ ఇండియా 13వ ఎడిషన్ రీజనల్ ఫైనల్ ను నిర్వహించింది. విశాఖ వ్యాలీ స్కూల్ కు చెందిన ఎనిమిదివ తరగతి చదువుతున్న ఆర్ మీరా, ఎస్బీఐ లైఫ్ స్పెల్ బీ 2023 ఎడిషన్ యొక్క రీజినల్ ఫైనల్‌ను గెలుచుకుంది. ఆమె అత్యుత్తమ స్పెల్లింగ్ సామర్థ్యం, మేధో నైపుణ్యంతో, ఇతర నగరాల నుండి ఎంపిక చేయబడిన మిగిలిన పార్టిసిపెంట్‌లతో పోటీపడనుంది. ఈ గ్రాండ్ ఫినాలే ఫిబ్రవరి 24లో జరగనుంది. ఈ రీజినల్ ఫైనల్ లో నగరంలోని 10 పాఠశాలలకు చెందిన 4043 మంది విద్యార్థుల నుండి ఎంపిక చేయబడిన 37 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మార్చి 7-9 తేదీల్లో కారుగేటేడ్ ప్యాకేజింగ్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కారుగేటేడ్ (ముడతలు పెట్టిన) ప్యాకేజింగ్ మెషినరీ పరిశ్రమకు అంకితం చేయబడిన ప్రదర్శన కార్రు ప్యాక్ ప్రింట్ ఇండియా ఎక్స్‌పో 2024ను న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఎక్స్‌పో సెంటర్‌లో మార్చి 7 నుండి మార్చి 9 వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ పేపర్ కారుగేటేడ్, ప్యాకేజింగ్ మెషినరీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్, ఫ్యూచరెక్స్ గ్రూప్ సంయుక్తంగా నిర్వహించనుంది. భారతదేశపు అగ్రగామి కారుగేటేడ్ ప్యాకేజింగ్ మెషినరీ అసోసియేషన్ ద్వారా నిర్వహించబడుతున్న ఏకైక ప్రదర్శనగా ఇది నిలుస్తుంది.

ఫిజిక్స్ వల్లాతో శామ్‌సంగ్ భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, నూతనంగా 'శామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్'ను ప్రారంభించింది. ఇది ఫిజిక్స్ వల్లా సహకారంతో టీవీ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఎడ్యుకేషన్ యాప్. ఈ యాప్ 32 అంగుళాల నుండి 98 అంగుళాల స్క్రీన్ పరిమాణంలో ఉన్న అన్ని శామ్‌సంగ్ టీవీల్లో అలాగే శామ్‌సంగ్ స్మార్ట్ మానిటర్లలో అందుబాటులో ఉంటుంది. ఎడ్యుకేషన్ హబ్ యాప్ శామ్‌సంగ్ టీవీలు, స్మార్ట్ మానిటర్‌లలో 2023 మోడల్‌ల నుండి 2020 మోడల్‌ల వరకు క్రమంగా విడుదల చేయబడుతుంది. ఇది అన్ని 2024 శామ్‌సంగ్ టీవీలు, స్మార్ట్ మానిటర్‌లలో ప్రదర్శించబడుతుంది.

మాలలకు సముచిత స్థానం కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాజకీయ పార్టీలు మాలలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్పా తమకు రాజ్యాధికారం అనేది మాటలకే పరిమితం అవుతున్నాయని రానున్న ఎన్నికల్లో తమకు సముచితమైన స్థానం కల్పించాలని అటువంటి పార్టీకే తమ మద్దతు ఉంటుందని మాలల జెఏసి నాయకులు స్పష్టం చేశారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెఏసి రాష్ట్ర నాయకులు, జై మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గోగులమూడి రాము మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా మాలలకు రిజర్వుడు నియోజకవర్గాలలో సముచిత స్థానం కల్పించాలన్నారు. కృష్ణా జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో టిడిపి మాదిగలకు సీట్లు కేటాయించారు. రాజకీయ పార్టీలు ఎప్పటికైనా కళ్ళు తెరిచి సముచిత స్థానం కల్పించని పక్షంలో 175 నియోజకవర్గాలలో స్వతంత్ర అభ్యర్థులను నిలబెట్టి మా ఓటు మనకోసం అనే నినాదంతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ మాల నాయకులుఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు వీరబత్తిన అమల దాసు, మాల మహానాడు అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు సేవ నాగ జగన్ బాబురావు, జై మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి గోవాడ సునీల్, జై మాల మహానాడు కార్యవర్గ సభ్యులు బాపట్ల కిరణ్ కుమార్, రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షురాలు చుక్క రాణి, జై భీమ్ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దియ్యాల జ్యోతి మేరీ, మాల మహానాడు రాష్ట్ర విద్యార్థి విభాగ అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్, మాల మహానాడు యూత్ విభాగ అధ్యక్షులు జల్లి శివకుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరవ్వండి: పెదపూడి

విశాలాంధ్ర-పెదపారుపూడి : అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సమావేశం విజయవాడ శేష సాయి కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం గం9:00లకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో జరుగుతున్నందున కృష్ణా ఎన్టీఆర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిసిసి సభ్యులు పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి పెదపూడి దిలీప్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు.

ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత : రైల్వే ఎస్పీ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు ప్రయాణికులు తమ గమ్యం స్థానాలకు చేరుకునే వరకు వారి భద్రతతో పాటు రైల్వేస్టేషన్‌లలో ఎటువంటి అనధికార సంఘటనలు జరగకుండా గవర్నమెంట్ రైల్వేపోలీసులు(జిఆర్‌పి),రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్) అధికారులు,సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ఉండాలని రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ (ఐపీఎస్),విజయవాడ డివిజన్ రైల్వే సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ వల్లేశ్వర బి తోకల సూచించారు. గురువారం రైల్వే డివిజనల్ ఆడిటోరియంలో జిఆర్‌పి-ఆర్పీఎఫ్ విభాగాల సమన్వయ అవగాహన సదస్సు నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రైల్వే ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ మాట్లాడుతూ జిఆర్‌పి-ఆర్పీఎఫ్ విభాగాల సిబ్బంది కొ-ఆర్డినేషన్‌తో చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అందుకు ముందుగా అధికారులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రైళ్ళలో చోరీలు జరగకుండా చేయటం,అనధికారికంగా నిషేధించిన వస్తువులు రవాణా చేయకుండా కట్టుదిట్టమైన పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో ప్రయాణించే మహిళలను అప్రమత్తంగా ఉండే విధంగా వారిని డోర్‌లు వద్ద నిలబడకుండా కిటీకిలు మూసివేయం,విలువైన వస్తువులు జాగ్రత్తగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఒకవేళ అనుకొని విధంగా ఏదైన చోరి జరిగితే వెంటనే రెండు విభాగాల సిబ్బంది అప్రమత్తం అయ్యి తీసుకోవలసిన చర్యలను వారికి వివరించారు.రానున్న సాధారణ ఎన్నికలు దృష్ట్యా రైళ్ళలో అనుమానితులు పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని నిత్యం పరవేక్షణ చేయాలన్నారు. వేసవిలో చోరిలు అధికంగా జరుగుతుంటాయని ఇప్పటి నుంచే అసరమైన ముఖ్యమైన రైళ్ళకు రాత్రి సమయాల్లో గస్తిని ముమ్మరం చేయాలని కోరారు. రెండు విభాగాల సిబ్బంది కో-ఆర్డినేషన్‌తో పని చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ వల్లేశ్వర బి తోకల మాట్లాడుతూ రైలు ట్రాక్‌ల వద్ద అనునిత్యం తమ సిబ్బంది గస్తీ తిరుగుతున్నారని అలాగే రైల్వేస్టేషన్‌లో సిసిటీవిల ద్వారా అతి జాగ్రత్తగా పరిశీలిస్తున్నామన్నారు.రానున్న రోజుల్లో ప్రతి స్టేషన్‌లో సిసిటీవిలను పెంచటంతో పాటు తమ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇప్పటికే జిఆర్‌పి -ఆర్పీఎఫ్ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని భవిష్యత్తులో కుడా ఇదే విధనాన్ని అవలంభిస్తూ మంచి ఫలితాలు సాధిస్తామన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ పి.నాగరాజా రెడ్డి,అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ (ఆర్ పి ఎఫ్) జి.మధుసూదన్ రావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి.కళ్యాణి,రైల్వే ఎస్ఐబి సిఐ యు.బంగారు రాజు,రైల్వే సీఐలు పి.శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఆర్పీఎఫ్ సిఐ టి.చంద్రశేఖర్ రెడ్డి, జిఆర్పీ ఎస్ఐ ఖాదర్ హుస్సేన్,ఆర్పీఎఫ్ ఎస్ఐ మకత్ లాల్ నాయక్,సిబ్బంది,లా కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదవాడికి మంచి జరగాలన్నదే జగన్ ధ్యేయం

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాదులు ప్రజల పట్ల ప్రేమలోంచి పుట్టాయని పేదల కోసం తీసుకువస్తున్న విద్యా విప్లవంలో, వాళ్లకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో,వారి కోసం కట్టిస్తున్న ఇళ్లల్లో, గ్రామాల్లో ఎటువంటి లంచాలు, వివక్ష లేకుండా అక్కచెల్లెళ్లకు, రైతన్నలకు, అవ్వా తాతలకు, పిల్లలకు మంచి జరిగేలా అందిస్తున్న సేవల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన తీరు కనబడుతుందని చెప్పారు. నాలుగేళ్ల పాలనలో చేసిన మంచే వైయస్ జగన్ బలమని ఇదే జగన్ నినాదమని తెలిపారు.చంద్రబాబు పాలనను వైయస్ జగన్ పాలనను బేరీజు వేసి తేడాను ప్రజలుగమనించాల ని తెలుగుదేశం హయాంలో అధికారం అంటే దోచుకోవటం, పంచుకోవటం, తినుకోవడం అని అప్పుడు ఇప్పుడు అదే రాష్ట్రం, అదే బడ్జెట్, మారిందల్లా కేవలం జగన్ మాత్రమేనని మరి వాళ్ళు ఎందుకు ఈ సంక్షేమ కార్యక్రమాలు చేయలేకపోయారో వైయస్ జగన్ ఎందుకు అమలు చేయగలుగు తున్నాడు అనేది ప్రజలు తెలుసు కోవాలన్నారు. ప్రజలకు మంచి జరుగుతుంటే చంద్రబాబుది ఓర్వలేని తనమని ఎద్దేవా చేశారు. ప్రజలంతా ఏకతాటిపై వచ్చి వైయస్ జగన్ ను మరో మారు ముఖ్యమంత్రి గా చేయటానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారి మాస కల్యాణం

విశాలాంధ్ర-గంపలగూడెం : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేం చేసి ఉన్న వేణుగోపాల స్వామి వారి మాస కళ్యాణం గురువారం నాడు ఘనంగా జరిగింది ఈ మాస కల్యాణమందు పదిమంది ఉభయ దాతలు స్వామివారి కల్యాణం జరిపించారు. ఈ మాస కల్యాణం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర -గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను లో గురువారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో " జాతీయ ఓటర్ల దినోత్సవం" కార్యక్రమం నిర్వహించారు. కుల మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే బేధం లేకుండా18సం.లు. నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని, డబ్బుకు ఓటు అమ్ముకోకుండా మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని విశ్రాంత ఎంఈఓ వి.శేషిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాయిబాబా సేవా కమిటీ సభ్యులు వివిధ రంగాలకు చెందిన 12మంది ఓటర్లకు నూతన వస్త్రాలతో సన్మానించారు. టీచర్ కె. లింగమ్మ, వాలంటీర్ ముక్కెరజనార్దన్ రెడ్డి, వూటుకూరు యజ్ఞకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సే ప్రధాన ధ్యేయం

నగరాభివృధే ప్రధాన లక్ష్యం.. బడ్జెట్ సమావేశంలో నగర కమిషనర్ స్వప్నిల్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజా శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా, నగరాభివృధే లక్ష్యంగా 2024-25 సంవత్సరానికి బడ్జెట్ ఉండాలని బడ్జెట్ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో వీఎంసీ అన్ని శాఖాధిపతులతో 2024-25 సంవత్సరపు బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శ్రేయస్సుకు అనుగుణంగా వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్, రాబోవు కాలానికి అవసరమైన బడ్జెట్‌పై చర్చించారు. నగర అభివృద్ధికి అవసరమైన సూచనలు చేసి, ప్రజాప్రయోజనాల ప్రాధాన్యతకు అవసరమయిన పనులకు తగిన బడ్జెట్ ప్రతిపాదనలతో మరోసారి సమీక్ష సమావేశానికి జారీ చేసిన సూచనలకు అనుగుణంగా బడ్జెట్ అంచనాల నివేదికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : ఆటో డ్రైవర్లుడ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి సుభాకర్, కూచిపూడి ఎస్సై డి సందీప్ హెచ్చరించారు. 35వ జాతీయ రోడ్డు భద్రతోత్సవాలు సందర్భంగా గురువారం కూచిపూడి పోలీస్టేషన్లో మొవ్వ, కూచిపూడి లోని ఆటో యూనియన్ సభ్యులకు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనానికి సంబంధించిన పత్రాలు ఫోర్స్లో ఉంచుకోవాలని హెచ్చరించారు. ఈ సమయంలో ప్రమాదాలు జరిగితే మీ మీద ఆధారపడి జీవనం సాగించేకుటుంబ సభ్యులు ఉంటారని వారిని ఇబ్బంది పాలు చేయరాదని హెచ్చరించారు. ఆటోడ్రైవర్లు ప్రయాణికులతో స్నేహ స్వభావాలతో మెలగాలని, మైనర్లతో వాహనాలు నడిపించరాదనే స్పష్టమైన ఆదేశాలను అందజేశారు. ఈ సమావేశానికి 50 మందికి పైగా ఆటో డ్రైవర్లు వాహనదారులు పాల్గొన్నారు.

ఫైనల్ చేరిన చల్లపల్లి క్రికెట్ జట్టు

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా అవనిగడ్డలో జరుగుతున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీల్లో చల్లపల్లి జట్టు విజయాలను కొనసాగిస్తూ ఫైనల్కు చేరుకుంది. గురువారం కోడూరు, నాగాయలంక జట్లను ఓడించి ఫైనల్కు దూసుకెళ్లింది. కోడూరుపై 12 పరుగుల తేడాతో విజయం సాధించగా, నాగాయలంకపై తొమ్మిది పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్కు చేరింది. ఫైనల్ చేరిన చల్లపల్లి క్రికెట్ జట్టు క్రీడాకారులను పలువురు అభినందించారు

ప్రజలకు విలువైన సమాచారం ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నేటి అధునిక ప్రపంచంలో ప్రతి విషయంలో సెకన్‌ల మీద సామాన్య ప్రజలకు సైతం అందుతుందని దాంతో ప్రజలు తమకు మరింత సమాచారం సత్వరం అందించే వారిని ప్రోత్సహిస్తున్నారని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు,మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. మారారావు(బాబీ)-రవికుమార్(చంటి) అధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేయబోతున్న బాబ్ ఛన్ యూట్యూబ్ ఛానల్ లోగో అవిష్కరణ సభ గాంధీనగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాల్ నిర్వహించారు.ముందుగా బాబ్ ఛాన్ యుట్యూబ్ ఛానల్ లోగోను చింతల శ్రావ్య దీప్తి, చింతల భావన, అడబాల కృష్ణజీ అవిష్కరించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో చానల్ గౌరవ సలహాదారులు చెన్నుపాటి శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ సామాన్యులకు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తరుణంలో ప్రతి వ్యక్తి ఆకాశమే హద్దుగా ఎవరి సత్తా వారు చాటుకునే విధంగా యూట్యూబ్, ట్విట్టర్, వాట్సప్ వంటి ప్రసార మాధ్యమాలు ఉన్నాయన్నారు. విజయవాడ మీడియా రంగంలో 25 సం,లు నుంచి చానల్ నిర్వాహకులు సుపరితమే చిన్న స్థాయి నుండి వచ్చి మీడియా రంగంలో ఎంతో అనుభవం వున్న అనుభవంతో ఏజెన్సీని స్థాపించారని అన్నారు.అనంతరం మా ఆర్ట్స్ పేరుతో సంస్థలు స్థాపించారని తెలిపారు. ప్రస్తుతం బాబ్ ఛాన్ యూట్యూబ్ స్థాపన ప్రశంసనీయమని అన్నారు.ఎపియుడబ్లూజే రాష్ట్ర నాయకులు చందు జనర్ధన్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు దృష్ట్యా బాబ్ ఛాన్ యూట్యూబ్ ఛానల్ యొక్క లోగోను ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. సమాజంలో జరిగే అణచివేతలు అన్యాయాలను ఎండగట్టేలాగ అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను, అభివృద్ధిని ప్రజలకు చేర వేసేందుకు ఈ యూట్యూబ్ ఛానల్ తీసుకురావటంజరిగిందన్నారు.ఆంధ్రలో విజయవాడ లో, తెలంగాణాలో హైదరాబాద్ లో కార్యాలయాలు స్థాపించడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలోనే రెండు తెలుగు రాష్ట్రాలలో బాబ్ ఛాన్ యూట్యూబ్ ఛానల్ నంబర్ వన్ ఛానల్ గాఎదగాలని ఆకాంక్షించారు.ప్రజల పక్షాన వారికి అండగా నిలబడేందుకే బాబ్ ఛాన్ ఛానల్ స్థాపించడం జరిగిందని మా ఆర్ట్స్ అధినేతలు చింతల రామరావు (బాబి) చింతల రవికుమార్ (చంటి) తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఆకుల శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలను కొండ శివాజీ,సిపిఎం నాయకులు సి.హెచ్ బాబూరావు,కాపు నాడు అధ్యక్షులు గాళ్ళ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం...

విశాలాంధ్ర-కూచిపూడి : ఓటరు తమ పవిత్రమైనఓటును నీతి నిజాయితీ కలిగిన పాలకులను ఎన్నుకోవడానికి వినియోగించుకోవాలని మండల తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ పిలుపునిచ్చారు. కూచిపూడి శ్రీ సిద్ధేంద్రజిల్లా పరిషత్ ఓరియంటల్.హై స్కూల్లో గురువారం నిర్వహించిన ఓటర్ దినోత్సవ వేడుకలలో భాగంగామూడు పోలింగ్ కేంద్రాల వద్ద ముగ్గురు సీనియర్ ఓటర్లను శాలువాలతో పూలదండలతో పండ్లతో సత్కరించి, ముగ్గురు కొత్త ఓటర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఓటర్ దినోత్సవంపైనిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు పి ఉమామహేశ్వరరావు, ఏ. పణీంద్ర, ఎం ఖాసిం, బార్లపూడి బి ఎల్ ఓ బి వినోద్, సర్పంచ్ భర్త కొండవీటి అమర బాలేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎస్. సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి ఇస్లావత్ భవాని తదితరులు పాల్గొన్నారు, అంతకు ముందుగా తాసిల్దార్ మొవ్వ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన జాతీయ ఓటర్ దినోత్సవం వేడుకలకు కూచిపూడి ఎస్సై డి సందీప్.తో కలిసి పాల్గొన్నారు. వేడుకలు మండలంలోని 54 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించారు.

జాతీయ నాయకుల సమక్షంలో ఓటర్ల దినోత్సవ వేడుకలు.

విశాలాంధ్ర-కూచిపూడి : జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జన్మస్థాన మైన భట్ల పెనుమర్రులో గురువారం పింగళివెంకయ్య, మహాత్మా గాంధీ, ఎన్టీఆర్ విగ్రహాల సమక్షంలో ఓటర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ వెంకటరత్నం సన్మానించిన ఈ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాల అధికారులు పి శ్రీలత (185), పి రాజేష్ (186) కొండేటి నాగరాజు (187) పాల్గొని పూలదండలతో పాండ్లతో శాలువాలతో సత్కరించారు. అలాగే కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డులు అందజేశారు

టీడీపీ బూత్ ఇన్చార్జిలకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్, బూత్ ఇన్చార్జిలకు శిక్షణా కార్యక్రమం గురువారం చల్లపల్లిలో జరిగింది. శిక్షణా కార్యక్రమానికి పరిశీలకులుగా తోకల క్రాంతి, అట్లూరి అనుపమ, ఉప్పలపాటి ప్రవీణ్, చుట్టూరి వెంకటేశ్వరరావులు పాల్గొని ఇన్చార్జిలకు శిక్షణ ఇచ్చారు. ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం పటిష్ఠంగా పూర్తిచేయాలని సూచించారు. బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకువెళ్లాలనీ, ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర సంక్షేమం కోసం టీడీపీ...జనసేన కలయికను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రభుత్వ అస్తవ్యస్థ పరిపాలనను, అభివృద్ధిలేమిని ప్రజలకు వివరించాలన్నారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, పార్టీనేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, నిడమానూరి దిలీప్ కుమార్, షేక్ నబీఘోరి, మాలెంపాటి శ్రీనివాసరావు, ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఇందుపల్లిలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరిరావు ముఖ్య అతిథిగా గ్రామ స్థాయిలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ మాట్లడుతూ ప్రజాస్వామ్యానికి మూలంఎన్నికలు. పజాప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు మాత్రమే కాదు. ఓ బాధ్యత. దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకున్నప్పుడే సరైన ప్రజాస్వామ్యాన్ని సంపాదించుకోగలం. ఓటు వేయడం అనేది మన పౌర బాధ్యత. దేశంలోని ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న భారతదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు.. 18 ఏళ్లు నిండిన పౌరులందరూ ఓటరుగా చేరి తమ హక్కును పొందాలి. గ్రామంలో వృద్ధులను దుశ్శాలువ మరియు పూలమాలతో సత్కరించి అనంతరం యువతి యువకులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందుపల్లి గ్రామ సర్పంచ్ బి.వెంకట లక్ష్మి , పంచాయతీ కార్యదర్శి బి.కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు , పెద్ద ఎత్తున యువతి యువకులు పాల్గొన్నారు.

మండలంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని తహసిల్దార్ వి నాగభూషణం ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ఓటు హక్కు విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రజలకు ఇచ్చిన బలమైన ఆయుధం ఓటు, ఆ ఓటుతో మంచి నాయకులను పాలకులుగా నిలబెట్టేందుకు వినియోగించుకోవాలని అన్నారు. ఆ విధానంలోనే 18 సంవత్సరములు నిండిన యువతి, యువకులకు ఓటు హక్కు పొందే అవకాశం ఉన్నదని అన్నారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.